GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 270 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 29-2025 | పేజీలు : 3

## మా ఉద్యమం కొనసాగుతుంది

- రైతు నేత సర్వన్ సింగ్ పాంధర్



**టీ మీడియా మార్చి 28,పటియాలా :**
కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీకి చెందిన రైతు నేత సర్వన్ సింగ్ పాంధర్ పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రైతుల డిమాండ్లను పరిష్కరించకపోగా.. నిరసనలు చేస్తున్న రైతుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్న సిఎం భగవంత్‌మాన్, ఆప్ ప్రభుత్వంపైనా ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిరసనల్లో జరిగిన నష్టానికి రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు ఆయన ముక్త్‌సర్ సాహిబ్ జైలు నుండి విడుదలయ్యాడు. రైతుల ఉద్యమాన్ని అణిచివేస్తున్న ఆప్ ప్రభుత్వ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.కాగా, ఆయన జైలు నుంచి విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళలను అణచివేస్తోంది. దీనికి వ్యతిరేకమని రైతుల నిరసనలకు మద్దతిస్తామని ఆప్, సిఎం భగవంత్ మాన్ చెబుతున్నారు. కానీ పంజాబ్‌లో వాస్తవానికి జరుగుతున్నదేంటి? ఆప్ ప్రభుత్వం కూడా రైతు ఉద్యమాన్ని అణచివేస్తోంది. వారి న్యాయమైన డిమాండ్ల కోసం నిరసనలు చేస్తున్న రైతులపై పంజాబ్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకుంటుంది? ప్రభుత్వ చర్యల వల్ల మా టెంట్లు, ట్రాక్టర్లు మొదలైన వాటికి నష్టం వాటిల్లింది. వీటికి నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలి. మా డిమాండ్లు నెరవేరే వరకు మా ఉద్యయమం కొనసాగుతుంది' అని ఆయన అన్నారు.

# బ్యాంకాక్, మయన్మార్‌లో భూకంపం



- భారత్‌లోనూ ప్రకంపనలు
- కుప్పకూలిన 1000 పడకల ఆస్పత్రి
- ఎమర్జెన్సీ ప్రకటన







**టి మీడియా, మార్చి 28 ,ఢిల్లీ బ్యూరో :**
మయన్మార్‌ను శుక్రవారం వరుస భూకంపాలు వణికించాయి. 12 నిమిషాల వ్యవధిలో రెండు సార్లు భారీ భూకంపాలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై వీటి తీవ్రత 7.7గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో రెండుసార్లు తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత 6.4, 7.3గా నమోదైంది. అటు భారత్ సహా ఆగ్నేయాసియా దేశాల్లోనూ ఈ ప్రభావం కన్పించింది. సెంట్రల్ మయన్మార్‌లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు బ్యాంకాక్‌లో ప్రకంపనలు సంభవించాయి. పలు భవనాల్లో అలారమ్ మోగడం వల్ల ప్రజలు బయటకు పరుగులు తీశారు. అక్కడి ప్రభుత్వం ఎమర్జెన్సీ ప్రకటించింది. కుప్పకూలిన 1000 పడకల ఆస్పత్రి మరోవైపు, భూకంప తీవ్రతకు మయన్మార్ రాజధాని నేపిడాలోని 1,000 పడకల ఆసుపత్రి కుప్పకూలింది. దీంతో అత్యధికంగా క్షతగాత్రులు ఇక్కడే ఉండొచ్చని అనుమానిస్తున్నారు. కొత్తగా నిర్మించిన ఈ ఆసుపత్రికి ఇంకా పేరు పెట్టలేదు. ఈ ప్రాంతంలో ఆందోళనకర పరిస్థితి నెలకొంది. ఇక్కడ అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఓ ఆంగ్లవార్తా సంస్థ కూడా పేర్కొంది. చాలా మంది తమ ఆత్మీయుల కోసం శిథిలాల్లో గాలింపు కొనసాగిస్తున్నారు.మయన్మార్, థాయ్‌ల్యాండ్ సహా చైనా, భారత్, వియత్నాం తూర్పు ఆసియా దేశాల్లో 7.7, 6.4 తీవ్రతతో రెండు భూకంపాలొచ్చాయి. ఫలితంగా థాయ్‌ల్యాండ్, మయన్మార్‌లో భారీగా ఆస్తినష్టం జరిగింది. మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మాండల్యా అనే ప్రదేశంలో మసీదు కూలి దాదాపు 20 మంది చనిపోగా టవుంగూలో పునరావాస కేంద్రం ధ్వంసమై మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మయన్మార్‌లోని సైనిక పాలకులు అంతర్జాతీయ సమాజం సాయం చేయాలని కోరారు.

### శిథిలాల కింద 43 మంది!

ప్రకంపనల ధాటికి అనేక భవనాలు ఊగిపోయాయి. పలు భవంతులు నేలమట్టమయ్యాయి. ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిన దృశ్యాలు బయటికొచ్చాయి. ప్రమాదం సమయంలో ఆ భవనంలో ఎవరైనా కార్మికులు ఉన్నారా? శిథిలాల కింద చిక్కుకుపోయారా? అన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. అయితే, 43 మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. . అయితే భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు.



## 6,729 మంది ఉద్యోగుల తొలగింపు

- రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం..

**టి మీడియా, మార్చి 28 ,హైదరాబాద్ బ్యూరో:**
తెలంగాణలో అటెండర్ నుంచి ఐఏఎస్‌ల వరకు 6,729 మంది ఉద్యోగులను తొలగిస్తూ రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. పదవీ విరమణ అనంతరం కాంట్రాక్టుపై కొనసాగుతున్న ఉద్యోగులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేవంత్ సర్కార్ నిర్ణయంతో ఓవైపు నిరుద్యోగులకు గ్రూప్1 నుంచి గ్రూప్4 వరకు ఉద్యోగ అవకాశాలు రానుండగా.. మరోవైపు సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్లు దక్కనున్నాయి.తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. పదవీ విరమణ అనంతరం కాంట్రాక్టుపై కొనసాగుతున్న 6,729 మంది ఉద్యోగులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఉత్తర్వుల ప్రభావం అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ అధికారుల వరకు ఉండనుంది. ముఖ్యంగా మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు, కన్సల్టెంట్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ట్రాన్స్కో, జెన్‌కో డైరెక్టర్లు ఈ జాబితాలో ఉన్నారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి నెలాఖరుకల్లా తొలగింపు ప్రక్రియ పూర్తి కావాలని.. అవసరమైతే కొత్త నోటిఫికేషన్ జారీ చేసి మళ్లీ నియామకాల అవకాశాన్ని పరిశీలించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొంది.ఈ ఉత్తర్వులు అందిన వెంటనే మున్సిపల్ శాఖ 177 మంది ఉద్యోగులను వెంటనే తొలగించింది. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హైదరాబాద్ వాటర్ వర్క్స్, మెట్రో రైల్, రెరా, మెప్మా, కుడా, వైటీడీఏ విభాగాలలోని ఉద్యోగులను కూడా తొలగించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు వంటి అనేక స్థాయిల్లో ఉన్న ఉద్యోగులపై ప్రభావం చూపనుంది. తెలంగాణ ప్రభుత్వం ఇతర శాఖల్లో కూడా తొలగింపుల చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.విద్యుత్ శాఖలో మరికొందరు డైరెక్టర్లను తొలగించే అవకాశం ఉంది. నీటిపారుదల శాఖలో ఇప్పటికే 200 మందికి పైగా ఉద్యోగుల తొలగింపు జరిగింది. పోలీసు శాఖలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి రావడంతో గతంలోనే తొలగింపులు జరిగాయి. రెవెన్యూ, దేవదాయ, ఆర్అండ్‌బీ, విద్యాశాఖ, బీసీ సంక్షేమం, రవాణా, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు వంటి

మిగతా 3లో..

## భవిష్యత్ అంతా భారతీయులదే

- నూతన ఆవిష్కరణల సృష్టికర్తలుయువతరమే
- ఐఐటీ మద్రాస్‌లో సీఎం చంద్రబాబు



**టీ మీడియా, మార్చి 28, అమరావతి బ్యూరో :**
యువత ఉత్సాహం భవిష్యత్తు ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. నూతన ఆవిష్కరణల సృష్టికర్తలు నేటి యువతరమే అని మద్రాస్ ఐఐటీలో నిర్వహించే ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-2025లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చంద్రబాబు స్పష్టం చేశారు. ఐఐటీలో 30 శాతం విద్యార్థులు తెలుగువారు ఉండటం గర్వకారణమని తెలిపారు. విద్యాభ్యాసం పూర్తయ్యాక ఎంత సంపాదిస్తాం అని సగటు విద్యార్థుల ఆలోచనలకు భిన్నంగా ఐఐటీ విద్యార్థులు ఉంటారని వెల్లడించారు.విద్యాభ్యాసం తర్వాత నూతన స్టార్టప్?లతో వ్యాపారస్థులుగా స్థిరపడాలనే ఆలోచనలు ఐఐటీ విద్యార్థులవని పేర్కొన్నారు. రాజకీయ సంస్కరణలు-ఆర్థిక సంస్కరణల్లో జరిగిన విప్లవాత్మక మార్పులకు రష్యా, చైనాలే ఉదాహరణలని స్పష్టం చేశారు. రాజకీయ సంస్కరణల వైపు వెళ్లిన రష్యా చిన్న చిన్న దేశాలుగా విడిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక సంస్కరణల వైపు వెళ్లిన చైనా మాత్రం ప్రపంచంలో 2వ స్థానంలో నిలిచిందన్నారు. దేశంలో ఆర్థిక సంస్కరణల్లో భాగంగా టెలికమ్యూనికేషన్స్, ఐటీని పెద్ద ఎత్తున ప్రోత్సహించామని తెలిపారు. హైదరాబాద్?లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు కోసం బిల్ గెట్స్?ని ఒప్పించిన అనుభవాలను విద్యార్థులతో సీఎం పంచుకున్నారు.బిల్‌గేట్స్‌తో 45 నిమిషాలు మాట్లాడాను: బిల్‌గేట్స్‌ను మొదట తాను కలుస్తానని అడిగినప్పుడు రాజకీయనేతలతో తనకు సంబంధం లేదని ఆయన అన్నారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నానని, 45 నిమిషాలు మాట్లాడానని అన్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థను నెలకొల్పాలని కోరినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు అదే మైక్రోసాఫ్ట్ సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారని చంద్రబాబు వెల్లడించారు.

**ప్రపంచమంతా ఇండియా వైపు** ఇప్పుడు ప్రపంచమంతా ఇండియా వైపు చూస్తోందని, ఇకపై భవిష్యత్ అంతా భారతీయులదే అని చంద్రబాబు అన్నారు. ఐఐటీ మద్రాస్ అనేక విషయాల్లో దేశంలో నెంబర్ వన్‌గా ఉందన్న చంద్రబాబు, ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని తెలిపారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని పేర్కొన్నారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతం అవుతున్నాయని, ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప అడుగు అని అభిప్రాయపడ్డారు.

**క్యాంటమ్ వ్యాలీగా అమరావతిని** భారత్‌కు ఉన్న గొప్ప వరం జనాభా అని చంద్రబాబు అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్య ఎదుర్కొంటున్నాయని, భారత్‌కు మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్య లేదని పేర్కొన్నారు. అమెరికాలో అత్యధిక

మిగతా 3లో..

## భూకంపంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..

- అన్ని విధాలా సాయం



**టి మీడియా, మార్చి 28 ,ఢిల్లీ బ్యూరో :**
థాయిలాండ్, మయన్మార్‌లలో సంభవించిన వినాశకరమైన భూకంపం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రాణనష్టం, ఆస్తి నష్టంపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం నుండి సాధ్యమైన అన్ని సహాయాలను అందిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. రెండు దేశాలకు సాయం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి.. అన్ని విధాలా సాయం చేస్తామన్న మోదీ మయన్మార్, థాయిలాండ్‌లలో భూకంపం వల్ల సంభవించిన భయంకరమైన విధ్వంసంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మయన్మార్, థాయిలాండ్‌లలో భూకంపం తర్వాత పరిస్థితి గురించి తాను ఆందోళన చెందుతున్నానని ఆయన అన్నారు. అందరి భద్రత, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నానన్నారు. భారతదేశం అన్ని విధాలుగా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ విషయంలో, భారత్ అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు కొనసాగించడం గురించి విదేశాంగ మంత్రిత్వ శాఖతో చర్చ జరిగింది.మయన్మార్‌లో సంభవించిన భూకంపం కారణంగా థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో సంభవించిన విధ్వంసం హృదయ విదారకంగా ఉంది. మార్చి 28న, మయన్మార్‌ను 7.7, 6.4 తీవ్రతతో భూకంపాలు తాకాయి. దీని కేంద్రం రాజధాని నగరానికి వాయువ్యంగా కేవలం 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న సాగింగ్ సమీపంలో ఉంది. మయన్మార్ భూకంపంలో వందలాది భవనాలు కుప్పకూలాయి. శిథాలాల కింద చిక్కుకున్న వేలాది మందిని బయటకు తీసేందుకు సహాయక చర్చలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉంది.ఏళ్ల చరిత్ర ఉన్న అవా బ్రిడ్జి సైతం నేలమట్టమైంది. థాయ్‌లాండ్‌లో వందల బౌద్ధరామాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అన్నీ విమాన సర్వీసులను రద్దు చేసి.. ఎయిర్‌పోర్ట్‌ను లాక్‌డౌన్ చేశారు. భూకంపం ఎఫెక్ట్‌తో ఇటు బ్యాంకాక్‌లో ట్రైన్లు సైతం ఊగాయి. దీంతో బ్యాంకాక్‌లో మెట్రో, రైలు సేవలు పూర్తిగా నిలిపివేశారు. మయన్మార్ భూకంపం ఎఫెక్ట్‌తో భారత్‌లోనూ పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. మేఘాలయా, కోల్‌కతా, ఇంఫాల్, ఢిల్లీలో భూమి కంపించింది. ఇంఫాల్‌లో భయాందోళనతో జనం పరుగులు తీశారు. మేఘాలయాలో భూకంప తీవ్రత 4.0గా నమోదైంది.



## పినరయి విజయన్ కుమార్తెలపై పిటిషన్‌ల కొట్టివేత

**టి మీడియా, మార్చి 28 ,తిరువనంతపురం:**
సిఎంఆర్ఎల్-ఎక్సలాజిక్ లావాదేవీలపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆయన కుమార్తెపై దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లను శుక్రవారం కేరళ హైకోర్టు కొట్టివేసింది. సిఎం కుమార్తె టి. వీణ యాజమాన్యంలోని ఎక్సలాజిక్ సొల్యూషన్స్ లిమిటెడ్ (ప్రస్తుతం పనిచేయని) మరియు కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ (సిఎంఆర్ఎల్)ల మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగాయన్న ఆరోపణలపై విజయన్, ఆయన కుమార్తెలపై దర్యాప్తు చేపట్టాలంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే మాథ్యూ కుజల్నాధన్, ఆర్‌టిఐ కార్యకర్త గిరీష్‌బాబు (లేటు) పిటిషన్లు దాఖలు చేశారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే కుజల్నాదన్ దాఖలు చేసిన పిటిషన్‌పై ముఖ్యమంత్రి విజయన్, ఆయన కుమార్తెలకు గతంలో కోర్టు నోటీసులు జారీ చేసింది.
సిఎంఆర్ఎల్-ఎక్సలాజిక్ లావాదేవీలపై దర్యాప్తు కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రత్యేక కోర్టు నిఘా మరియు అవినీతి నిరోధక బ్యూరో (విఎసిబి) కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే కేరళ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎక్సలాజిక్‌కు సిఎంఆర్ఎల్ రూ.1.72 కోట్లు చెల్లించడంపై దర్యాప్తు చేయాలని విఎసిబికి దాఖలు చేసిన తన పిటిషన్‌లో ఆయన ఆరోపించారు. తోటపల్లి స్పిల్‌వే నుండి ఖనిజ ఇసుకను కేరళ మినరల్స్ అండ్ మెటల్స్ లిమిటెడ్ వెలికితీసిందని, ఈ సేకరణను సులభతరం చేయడానికి సిఎంఆర్ఎల్ చెల్లింపులు చేసినట్లు ఆరోపించారు. అయితే విఎసిబి ఈ పిటిషన్‌ను తిరస్కరించింది. కేరళ హైకోర్టుకు .. తన పిటిషన్‌లో విఎసిబి కేసును తప్పుగా అంచనా వేసి ఆదేశాలు జారీ చేసిందని కుజల్నాదన్ పేర్కొన్నారు.

## అమ్మో ఏప్రిల్ 1

- గవర్నమెంట్ చేతుల్లోసోషల్ మీడియా ఖాతాలు

**టి మీడియా, మార్చి 28 ,ఢిల్లీ బ్యూరో :**
ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 13న కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025 ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 1961 ఆదాయపు పన్ను చట్టాన్ని ఇది భర్తీ చేస్తుంది. పాత నిబంధనల్లో మార్పులు చేయడంతోపాటు.. ప్రస్తుత సాంకేతికతకు అనుగుణంగా కొత్త ఆదాయపు పన్ను చట్టంలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టారు.. అయితే.. కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025ను ఎందుకు ప్రవేశపెట్టారో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం (మార్చి 27) వివరించారు. 1961 ఆదాయపు పన్ను చట్టాన్ని భర్తీ చేసే ఈ బిల్లు, ప్రభుత్వం లెక్కల్లో చూపని డబ్బు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించడానికి వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఇది చాలావరకు అసలు నిబంధనలకు అనుగుణంగా.. భాషను సరళీకృతం చేయడం, అనవసరమైన విభాగాలను తొలగించడం దీని లక్ష్యం.. అక్రమార్కులను పట్టుకోవటానికి మరిన్ని డిజిటల్ ఆధారాల అన్వేషణకు ఇది మార్గం సుగమం చేయనుందని పేర్కొన్నారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు, 2025 కింద డిజిటల్ ఆస్తులను ట్రాక్ చేయడంతోపాటు.. అక్రమార్కులకు అడ్డుకట్టవేయనుంది.కొత్త బిల్లు కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో టాక్స్ అమలును తాజాగా ఉంచడంలో సహాయపడుతుందని, క్రిప్టోకరెన్సీల వంటి వర్చువల్ ఆస్తులను నిర్లక్ష్యం చేయకుండా చూసుకోవడానికి సహాయపడుతుందని కేంద్రమంత్రి సీతారామన్ అన్నారు. డిజిటల్ ఖాతాల నుండి వచ్చే ఆధారాలు అధికారులకు కోర్టులో పన్ను ఎగవేతను నిరూపించడానికి, పన్ను ఎగవేత మొత్తాన్ని ఖచ్చితంగా లెక్కించడానికి ఆధారాలను అందిస్తాయి. లెక్కల్లో చూపించని నల్లధనాన్ని వెలికితీయటానికి డిజిటల్ ఫోరెన్సిక్స్ కీలక పాత్ర పోషించిందని నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా వెల్లడించారు.మొబైల్ ఫోన్లలో గుప్తీకరించిన సందేశాల ద్వారా లెక్కల్లో లేని రూ.250 కోట్ల డబ్బు బయటపడింది. క్రిప్టో ఆస్తులకు సంబంధించిన వాట్సాప్ సందేశాల నుంచి ఆధారాలు కనుగొన్నాం. వాట్సాప్ కమ్యూనికేషన్ ద్వారా లెక్కల్లో లేని రూ.200 కోట్ల డబ్బు బయటపడింది" అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరించారు.గూగుల్ మ్యాప్స్ హిస్టరీ నగదు దాచడానికి తరచుగా సందర్శించే ప్రదేశాలను గుర్తించడంలో సహాయపడిందని సీతారామన్ హైలైట్ చేశారు. 'బినామీ' ఆస్తి యాజమాన్యాన్ని నిర్ణయించడానికి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను విశ్లేషించామని ఆమె తెలిపారు.



**ఏయే ఖాతాలు యాక్సెస్ చేయవచ్చు?**
కొత్త బిల్లు అధికారులకు వాట్సాప్, టెలిగ్రామ్, ఇమెయిల్స్ వంటి డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్‌లను యాక్సెస్ చేసే హక్కును కల్పిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు. అదనంగా, ఆర్థిక లావాదేవీలను దాచడానికి ఉపయోగించే వ్యాపార సాఫ్ట్‌వేర్, సర్వర్‌లను కూడా ప్రభుత్వం యాక్సెస్ చేయగలదు.ఈ బిల్లు వెల్లడించని ఆదాయం విషయంలో.. వర్చువల్ డిజిటల్ ఆస్తులను కవర్ చేస్తుంది. ఇందులో డిజిటల్ టోకెన్‌లు, క్రిప్టోకరెన్సీలు, క్రిప్టోగ్రాఫిక్ వంటివి ఉంటాయి.ఇది శోధన, స్వాధీన కార్యకలాపాల సమయంలో వర్చువల్ డిజిటల్ స్థలాలను యాక్సెస్ చేయడానికి ఆదాయపు పన్ను అధికారులకు అనుమతిని ఇస్తుంది. ఇది ఇమెయిల్ సర్వర్లు, సోషల్ మీడియా ఖాతాలు, ఆన్‌లైన్ పెట్టుబడి, ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆస్తి యాజమాన్య వివరాలను నిల్వ చేసే వెబ్‌సైట్‌లను కవర్ చేస్తుంది. పన్ను దర్యాప్తులో భాగంగా డిజిటల్ ఖాతాల తనిఖీ కోసం యాక్సెస్ కోడ్‌లను ఓవర్‌రైడ్ చేసే అధికారాన్ని కూడా ఇది అధికారులకు ఇస్తుంది.

## ముగ్గురు పిల్లలకు విషమిచ్చి

- ఆపై తానూ సేవించిన తల్లి

2లో..

# దేవాదుల ప్రాజెక్టు పైప్‌లైన్ లీక్



- ఫౌంటన్‌గా మారిన ప్రవాహం

**టి మీడియా, మార్చి 28 , హనుమకొండ :**
హనుమకొండ జిల్లాలోని ధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామంలో దేవాదుల ప్రాజెక్టు పైప్?లైన్ లీకైంది. దీంతో నీరు భారీ ఎత్తున ఎగిసి పడుతుంది. నీరు వృథాగా పోతుండటంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పైప్‌లైన్ ధర్మసాగర్ పంపు హౌస్ నుంచి గండిరామారం రిజర్వాయర్‌కు వెళ్తుంది.సబ్ స్టేషన్‌లో సమస్య వల్లే! : విద్యుత్ సబ్ స్టేషన్?లో పవర్ ట్రిప్ అవడంతో మోటర్ ఒక్కసారిగా ఆగిపోయింది. దీంతో పైప్?లైన్?పై లోడ్ పడి అది డామేజ్ అయ్యింది. అధికారుల నిర్లక్ష్యంతోనే పైప్?లైన్ పగిలి నీరు వృథాగా పోతుందని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్? జిల్లాలోని పలు ప్రాంతాలు దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగవుతున్నాయి. దేవాదుల ప్రాజెక్టులోని మూడో దశ పూర్తయితే వరంగల్? జిల్లా సస్యశ్యామలం అవుతుంది.

**దేవాదులకు ఆటంకాలు**
ఈ ప్రాజెక్టుకు దాదాపు 2 దశాబ్దాల క్రితం శంకుస్థాపన చేశారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు హయాంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అయినప్పటికీ దేవాదుల ప్రాజెక్టు మొత్తం పూర్తికాలేదు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు నల్గొండ జిల్లాకు సైతం సాగునీటిని అందించవచ్చు. సాగునీటిని అందిస్తే ఈ రెండు జిల్లాల్లో పంటల ఉత్పత్తి భారీగా పెరగనుంది.

**ప్రారంభం కానీ మోటార్లు**
పంటలు ఎండిపోతున్నాయని, దేవాదుల ప్రాజెక్టు మోటార్ల ద్వారా సాగు నీరు అందించాలని ఉమ్మడి వరంగల్? జిల్లా ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. దీంతో వెంటనే నీటి విడుదల కార్యక్రమం చేపట్టగా అక్కడి మోటార్లు ప్రారంభం కాలేదు. స్వయంగా మంత్రులు ఉత్తమ్?కుమార్? రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి ప్రారంభ కార్యక్రమానికి రాగా ఈ ఘటన చోటు చేసుకుంది. అనంతరం సాంకేతిక సమస్యలను త్వరగా పరిష్కరించి పంటలకు నీటిని అందించి నిన్న నీటి విడుదల చేశారు. రాబోయే రెండేళ్లలో దేవాదుల ప్రాజెక్టు మూడో దశను పూర్తి చేస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్? వెల్లడించారు.

# ముగ్గురు పిల్లలకు విషమిచ్చి

- ఆపై తానూ సేవించిన తల్లి




**టీ మీడియా, మార్చి 28, సంగారెడ్డి:**
ఏ కష్టం వచ్చిందో ఓ తల్లి సొంత బిడ్డలకు తన చేతులతోనే విషం తినిపించింది. అనంతరం తానూ తిని ఆత్మహత్య చేసుకుందామని భావించింది. కానీ తానొకటి తలిస్తే దైవం మరొకటి తలచినట్లు తల్లి ప్రాణాలతో బయటపడింది గానీ.. కన్న బిడ్డలు ముగ్గురూ విషానికి బలైయ్యారు. ఈ విషాద ఘటన సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో విషాదం నెలకొంది. వివరాల్లోకెళ్తే..సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో రాఘవేంద్ర నగర్ కాలనీలో నివాసం ఉంటున్న రజిత అనే మహిళకు భర్త చెన్నయ్య, స్కూల్‌కు వెళ్లే ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే ఏం జరిగిందో తెలియదుగానీ రంజిత తన ముగ్గురు పిల్లలకు విషమిచ్చి.. అనంతరం తానూ సేవించింది. దీంతో ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోగా, తల్లి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ముగ్గురు పిల్లల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాణాలు కోల్పోయిన పిల్లలను సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8)గా గుర్తించారు. బాధిత మహిళను చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రజిత పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అసలేం జరిగిందంటే..గురువారం రాత్రి రంజిత తన ముగ్గురు పిల్లలకు పెరుగు అన్నం తినిపించింది. అనంతరం ఆమె కూడా అదే ఆహారాన్ని భుజించింది. భర్త చెన్నయ్యకు మాత్రం పప్పు అన్నం విడిగా పెట్టింది. పెరుగు అన్నం తిన్న ముగ్గురు పిల్లలు ఇంట్లోనే నిద్రపోయారు. భర్త చెన్నయ్య వాటర్ ట్యాంకర్ విధులకు వెళ్లి అర్ధరాత్రి 11 గంటలకు ఇంటికి తిరిగొచ్చాడు. అప్పటికే భార్య తీవ్ర కడుపునొప్పితో బాధపడుతుంటే ఆమెను ఆస్పత్రికి తరలించాడు. నిద్రపోతున్న పిల్లలు నిద్రలోనే ప్రాణాలు కోల్పోయారు. కుటుంబ కలహాల కారణంగానే రజిత ఈ దారుణానికి పాల్పడిందా? లేదా ఎవరైనా వీరి ఆహారంలో విషం కలిపారా? అనే కోణంలో పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



# సీనియర్ సిటిజన్స్ సేవలు అభినందనీయం

- నూతన కార్యవర్గం సభ్యులను అభినందనలు
- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, మార్చి 28, మేడ్చల్:**
పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో "కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులకు నా శుభాకాంక్షలు. కుత్బుల్లాపూర్ గ్రామ సమస్యలను తమ సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సీనియర్ సిటిజన్స్ సభ్యుల సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, సలహాదారులు జి. బలవంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు ఎన్. నాగేష్ కుర్మ, సమీక కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక భరోసానిచ్చేది సీఎం సహాయనిధి

- బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, మార్చి 28, మేడ్చల్:**



గాజుల రామారం 125 డివిజన్ ఇందిరా నగర్ ప్రాంతానికి చెందిన అల్లుకుటూర్ విజయ్ కుమార్ తండ్రి అల్లుకుటూర్ ముత్తు స్వామి (58) ఆరోగ్య పరిస్థితిపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఆశ్రయించగా వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అల్లుకుటూర్ విజయ్ కుమార్ తండ్రి అల్లుకుటూర్ ముత్తు (2,00,000/-) కి ఎల్ఓసీ మంజూరు చేయించగా శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లబ్ధిదారునికి ఎల్ఓసీ చెక్కును పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది ముఖ్యమంత్రి సహాయనిధి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు ఎర్వ సాయికిరణ్, ఇమ్రాన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# చెడ్డీ గ్యాంగ్ హల్‌చల్

- అడ్డొస్తే మారణాయుధాలతో దాడి

**టి మీడియా, మార్చి 28 , హనుమకొండ :**




హనుమకొండలో చెడ్డీ గ్యాంగ్ హల్‌చల్ చేస్తోంది. అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్న వారు మారణాయుధాలు పట్టుకుని తిరుగుతున్నారు. తాజాగా హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని యూనివర్సిటీ ఫస్ట్ గేట్ ఎదురుగా ఉన్న బత్తిని వెంకటనారాయణ ఇంట్లో చెడ్డీ గ్యాంగ్ చొరబడి 500 గ్రాముల రెండు వెండి నాణేలు ఎత్తుకెళ్లడంతో పాటు సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు.

**అడ్డుపడితే మారణాయుధాలతో దాడి**
వారు చోరీకి పాల్పడుతున్న క్రమంలో ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారిపై దాడి చేయడానికి మారణాయుధాలు నడుముకు కట్టుకుని తిరుగుతున్నారు. వారిని పట్టుకోవడానికి పోలీసులు నగరంలోని లాడ్జీలు, హోటళ్లలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దొంగలు ఎటువైపు వెళ్లారనేది ఆరా తీస్తున్నారు. మొత్తం మీద నగరంలోకి చెడ్డీ గ్యాంగ్ రావడంతో కలవరం మొదలైంది. మరోవైపు పోలీసులు కంటిమీద కునుకు లేకుండా దొంగల కోసం గాలిస్తున్నారు.



# బిఆర్ఎస్ నుండి బీజేపీలో చేరిక

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**
భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు ఎ.రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపాలిటీ 19 వ వార్డు సంబంధించిన బి ఆర్ ఎస్ కి చెందిన పట్టణ బీసీ సెల్ ప్రెసిడెంట్ పుష్పక్ యాదవ్, వార్డు మాజీ ప్రెసిడెంట్ పి బాలరాజ్ సాగర్ , టిఆర్ఎస్వి నాయకులు పోతులలపల్లి యుగేందర్ సాగర్ , సీనియర్ నాయకులు పోతులపల్లి స్వామి సాగర్ , చిన్న , ఏ చంద్రకాంత్, వెంకటేశ్వర్లు, ఉండే కోటి శ్రీనివాసులు , ఎస్ చందు , చిన్న రవి , గోపాల కృష్ణ , శివ సాగర్, వెంకట్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి నారాయణ చేతుల మీదుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి శ్రీశైలం , ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, కోశాధికారి భాసెట్టి శ్రీనివాసులు , జిల్లా అధికార ప్రతినిధి తిరుమలేష్ , అందరి సమక్షంలో కండువా కప్పి భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడరు. బిజెపి లో చేరినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుపార్టీలో జాయిన్ అయిన పుష్పక యాదవ్మాట్లాడరు.

# పేద ముస్లింలకు సరుకులు పంపిణీ

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ జన సమితిపార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులుయ0ఏ. ఖాదర్ పాషఆధ్వర్యంలోశుక్రవారం పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఖాదర్ పాష నివాసంలో పేదా ముస్లిం మైనార్టీ అక్కచెల్లెళ్లకు సోదరిమణులకు పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిరుపేద ముస్లింలకు రంజాన్ పండుగ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం వరకు .ఖాదర్ పాష నివాసం లో 250/- మందికి తోఫా ( కిట్టు) ఇవ్వడం జరిగింది అని తెలంగాణ జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు యఎ0ఏ ఖాదర్ పాష అన్నారు.గత 8 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ రంజాన్ పండుగ తోఫా( కిట్స్ ) పంపిణీ కార్యక్రమా0 విజయవంతం చేశామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జన సమితి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోటి జేఏసీ ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్. సామాజిక నేత డా. పోచ రవీందర్ రెడ్డి . మండల అధ్యక్షులు ఎండి సమీ. జే. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే సత్తాలేని సీఎం

- కాంగ్రెస్‌ను ఓడిస్తారన్న భయంతో వాయిదాలు
- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**
అధికారం కోసం అడ్డగోలు హామీలిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే సత్తా లేదని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు చేసిన వాగ్దానాలు ఏఒక్కటీ అమలు చేయనందున, ఛీకొడుతారన్న భయంతోనే స్థానికం మాట ఎత్తడం లేదని అన్నారు. గ్రామ పంచాయతీలు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో అస్తవ్యస్థంగా మారాయని, నిధులివ్వకుండా ప్రజల అవసరాలు ఎలా తీరుస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాలకవర్గాలు లేనందున కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు, మండల, జిల్లా పరిషత్ లకు ఫైనాన్స్ కమీషన్ నిధులను విడుదల చేయడం లేదని గుర్తు చేశారు.కనీసం రాష్ట్ర ప్రభుత్వ నిధులు కూడా ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. రాష్ట్రంలో పాలన పడకేసినా సరే తాము అధికార భోగాలు అనుభవిస్తే చాలన్న దురుద్దేశం పాలకుల్లో కనిపిస్తున్నదని దుయ్యబట్టారు.అనుభవం లేని పాలన చేస్తున్న సీఎం ప్రజలను బలిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం బూటకమని అన్నారు. రిజర్వేషన్లు ఖరారు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వం, పార్లమెంటు, పరిధిలో ఉంటుందని తెలిసి కూడా ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాతపెట్టడం ఖాయమని వాకిటి హెచ్చరించారు.


# పాల వ్యాపారం పేరుతో భారీ స్కామ్

- గేదెల పేరుతో 20 కోట్లకు కుచ్చు టోపీ
- మోసగాడుభద్రాద్రి కొత్తగూడెం జిల్లావాసి

**టి మీడియా, మార్చి 28 ,హైదరాబాద్ బ్యూరో:**



రాష్ట్రంలో రకరకాల కుంభకోణాలు వెలుగు చూస్తున్నాయి. ఈ మధ్యే గాడిదల స్కాం మర్చిపోకముందే ఇప్పుడు తాజాగా గేదెల స్కాం వెలుగులోకి వచ్చింది. మా దగ్గర 500 గేదెలు ఉన్నాయి.. మీరు గేదెలపై పెట్టుబడి పెట్టండి. వచ్చిన ఆదాయంలో 37 శాతం మీకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇస్తామని సుమారు 20 మంది దగ్గర దాదాపు 20 కోట్ల వరకు దండుకున్నారు అక్రమార్కులు. గేదెల మీద పెట్టుబడి పెడితే మంచి లాభాలు ఇస్తామంటూ పత్రికా ప్రకటన ఇచ్చి సుమారు 20 కోట్ల మోసానికి పాల్పడిన కొండపల్లి డెయిరీ ఫార్మ్ బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. కోకాపేటలో ఉండే వేముల సుబ్బారావు, ఆయన భార్య వేముల కుమారి నాలుగేళ్ల క్రితం అజీజ్ నగర్ లో 'కొండపల్లి డెయిరీ ఫార్మ్' ఏర్పాటు చేశారు.మొయినాబాద్ మండలం నాగిరెడ్డిగూడకు చెందిన కీసరి సంజీవరెడ్డి అజీజ్ నగర్ రెవెన్యూలో వ్యవసాయ భూమిని కరీంనగర్ కు చెందిన శ్రీనివాసరావుకు తొమ్మిదేళ్లకు లీజుకు ఇచ్చారు. పొలంలో వ్యవసాయం, పూల పంటలను సాగు చేస్తామని ఒప్పందం చేసుకున్నారు. లీజు సైతం ఆరేళ్లు పూర్తయింది. శ్రీనివాసరావు స్నేహితుడైన కోటేశ్వరరావు ఇక్కడ వ్యవసాయం, పూల పంటల సాగును చూస్తున్నాడు. నాలుగేళ్ల క్రితం బంధువైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వేముల సుబ్బారావు, కుమారి దంపతులు అజీజ్ నగర్ లోని పొలంలో కొండపల్లి డెయిరీ ఫార్మ్ ను ప్రారంభించారు. సుమారుగా 500 గేదెలను పోషించి రోజుకు 3 వేల లీటర్ల పాలను ఉత్పత్తి చేశారు. లాభాలు బాగానే ఉండగా వ్యాపారంలో అక్రమ మార్గం ఎంచుకున్నారు.పాడి గేదెలపై పెట్టుబడులు పెడితే మంచి లాభాలు చూపిస్తామంటూ ఆంధ్రప్రదేశ్ కు చెందిన రెడ్డప్ప కు చెప్పడంతో ఆయన ఓ దినపత్రిక లో ప్రకటన ఇచ్చారు. ఆ ప్రకటనను చూసి హైదరాబాద్ కు చెందిన 15 మందికి పైగా సుమారు 20 కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టారు. పది గేదెలకు 13 లక్షలు పెడితే.. ప్రతినెలా 3 చొప్పున వడ్డీ చెల్లించడంతో పాటు లాభాలు ఇస్తానంటూ పెట్టుబడులు సేకరించారు. రెండు, మూడు మాసాలు వడ్డీ, లాభాలు ఇచ్చాక అజీజ్ నగర్ లోని కొండపల్లి డెయిరీ ఫార్మ్ ఎత్తేశారు. బాధితులు మొయినాబాద్ పోలీసులను ఆశ్రయించగా సైబరాబాద్ ఆర్థిక నేరాల(ఈవోడబ్ల్యూ) విభాగంలో ఫిర్యాదు చేయాలని అక్కడి పోలీసులు చెప్పడంతో ఈవోడబ్ల్యూ విభాగంలో బాధితులు ఫిర్యాదు చేశారు.



# వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**
పెబ్బేరు పట్టణంలో మస్జిద్ – ఎ – మూస లోని ఆల్విదా జుమా నమాజ్ తర్వాత ముస్లిం పర్సనల్ ల బోర్డ్ ఆదేశాలు మేరకు ముస్లింలు చేతికి నల్ల కట్టు కట్టుకుని వక్ఫ్‌బిసవరణబిబిల్లుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఆఫ్రోజ్, ఎంఐఎం పార్టీ ఉప అధ్యక్షుడు జాకీర్, ముజ్జు, ముజాహిద్, తకీ, రెహన్, మునీర్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.




# సంవిధాన్‌లో హనుమంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 28, మేడ్చల్:**
ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ, మహాత్మా గాంధీ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచనా విధానాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి ఘన సన్మానం

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**
వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన కిరణ్ కుమార్ కి అలాగే వారి కమిటి సభ్యులకు , కార్యనిర్వాహక సభ్యులు బాబా కి శుభాకాంక్షలు తెలపటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు దివాకర్ యాదవ్ , వనపర్తి జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు రోహిత్ , యూత్ కాంగ్రెస్ నాయకులు దిలీప్ , నరసింహ, 30వ వార్డ్ అధ్యక్షులు నవీన్ , మహేష్ , సుమన్ , నిఖిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్

- ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**
అర్హులైన జర్నలిస్టుల అందరికీ కచ్చితంగా అక్రిడిటేషన్ కార్డులు అందించేలా కృషి చేస్తామని టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ధ్యారపోగు మన్యం , అరుణ్ రాజ్, కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐజేయు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ మాట్లాడుతూ జర్నలిజం వృత్తిలో ఉంటూ నిజమైన వార్త కథనాలను రాస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటున్న వారందరికీ యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. అక్రిడిటేషన్ కార్డులను కొన్ని శక్తులు అంగట్లో సరుకుగా మార్చాయని, జర్నలిజం పరువు ప్రతిష్టలను దిగజార్చుతున్న అలాంటి శక్తులకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారుమీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సీనియర్ పాత్రికేయులతో కూడిన కమిటీ సమావేశమై కొత్త నియమ నిబంధనలు రూపొందించి ప్రభుత్వం ముందు ఉంచడం జరిగిందన్నారు. ఈ నిబంధనలకు అనుగుణంగా ఫీల్డ్ వర్క్ చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు తప్పకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు యూనియన్ ముందు వరుసలో ఉంటుందన్నారు.జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించిన ఘనత కూడా వనపర్తి జిల్లాకే దక్కిందన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల కుటుంబాల కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం కావడమే కాకుండా ఇతర జిల్లాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఐజేయు యూనియన్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని, అలాగే వ్యతిరేకం కూడా కాదన్నారు. నిజాలను నిర్భయంగా వార్త కథనాలు రాయడం తప్పు కాదు కానీ, వార్తలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేస్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటుచేసిన నిర్వాహకులు లక్ష్మణ్, మన్యం ద్వారా పోగు, అరుణ్ రాజ్, కుమార్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి మాధవరావు, సీనియర్ పాత్రికేయులు మల్యాల బాలస్వామి, పోలిశెట్టి బాలకృష్ణ, ఉషన్న, పౌర్ణారెడ్డి, శ్రీనివాసరావు, కొంతం ప్రశాంత్, రాజు, భాస్కర్, లట్టుపల్లి రవికాంత్, దినేష్, విజయ్, యాదిరెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శివ, అంజి, నరసింహ రాజు, ఫారుక్ పటేల్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే మామ్స్ కిచెన్

- తింటే హాస్పిటల్ ఖాయం
- కుళ్లిన మాంసం, బొద్దింకలు గుర్తింపు

**టీ మీడియా మార్చి 28,ఆదిలాబాద్:**




పట్టణంలో మున్సిపల్ శానిటరీ విభాగ అధికారులు పలు హొటళ్లు, స్వీట్ దుకాణాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. పట్టణంలోని మామ్స్ రెస్టారెంట్?లో కుళ్లిన చికెన్, బొద్దింకలు, పురుగులు ఆహార పదార్థాలపై కనిపించడం అక్కడి అధికారులను ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురి చేసింది. గడ్డ కట్టిన మాంసం, అపరిశుభ్రంగా ఉన్న కిచెన్ చూసి అవాక్కయ్యారు. ఏమాత్రం శుభ్రత పాటించలేదని గుర్తించారు.రసాయనాలతో స్వీట్లు : మరోవైపు వెంకటేశ్వర స్వీట్ హోంలో తనిఖీలు చేయగా రసాయనాలు వాడుతున్న విషయం బయటపడింది. ఆయా యజమాన్యాలకు భారీ జరిమానా విధించి, ఇకపై పరిశుభ్రత పాటించకపోతే సీజ్ చేస్తామని శానిటరీ ఇన్?స్పెక్టర్ మల్లెపూల నరేందర్ హెచ్చరించారు. కుళ్లిన మాంసం, పాడైపోయిన ఆహార పదార్థాలను అక్కడి నుంచి తొలగించారు.



# మంత్రివర్గంలో బంజారాలకు స్థానం కల్పించాలి

- రాహుల్ గాంధీని కోరిన గిరిజన సంఘాల శివ నాయక్

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**
కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు. ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీని కలిసి బంజారా సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని గిరిజన సంఘాలు కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన సంఘాలు చాలా స్పష్టంగా తెలంగాణ రాష్ట్ర పరిస్థితులు వివరించడం జరిగింది. బంజారా సమాజానికి మంత్రివర్గంలో స్థానం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీకి ఏకపక్షంగా ఓటు వేసిన కమ్యూనిటీ ఏదైనా ఉంది అంటే అది బంజారా కమ్యూనిటీ అని చాలా స్పష్టంగా వివరించడం జరిగింది. కచ్చితంగా మేము సమాలోచన చేసి నిర్ణయం తీసుకొని బంజారా సమాజానికి న్యాయం చేస్తామని, బంజారా సమాజం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నదని వారికి న్యాయం చేయడం మా బాధ్యత అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎం వెంకటేష్ చౌహన్. గిరిజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు అశోక్ రాథోడ్. గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్పతి నాయక్ . బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్. గిరిజన శక్తి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ భరత్ నాయక్. జాటోత్ ఉపేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి పండగలు ప్రతీకలు

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**



మతసామరస్యానికి పండుగలు ప్రతీకలుగా మిగులుతాయని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తరఫున పెబ్బేరు మండల కేంద్రంలోని మసీదులో, ప్రభుత్వం తరఫున సహారా ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే పండ్లను తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూ ముస్లిం తేడా లేకుండా ఇలాంటి పండుగలు కలిసి జరుపుకోవడం ఐక్యతకు నాందిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలోని మసీదులో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి, ఉపవాస దీక్ష విరమించ చేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బాలనాగయ్య, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, డి.రమేష్, డీలర్ విజయకుమార్, ఉప్పరి రామచంద్రయ్య, పట్నం సత్యన్న , గుండెల ఆంజనేయులు, పి. మల్లికార్జున్,జి ఎల్. మహేశ్వర్ రెడ్డి, కావలి రాజు, దిండు వివేక్ సాగర్, డీలర్ శ్రీను, దిండు వివేక్ సాగర్, గ్రామ వడ్డెర సంఘము అధ్యక్షుడు వడ్డె శేఖర్, చంద్ర శేఖర్ రెడ్డి, కుమ్మరి కొండన్న, ముస్లిం సోదరులు హఫీస్ సాబు, రుక్మద్దిన్, లాలు, బంగిస, షాపుద్దీన్, ఎండీ.నజ్జు, తదితరులు పాల్గొన్నారు.



# శాలువాతో ఘన సన్మానం

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**
సాథి డాక్టర్ సందీప్ జాతీయ కార్యక్రమ నిపుణుడు, అనామిక జాతీయ డాక్యుమెంటేషన్ అధికారి, టిబి అలర్ట్ ఇండియా రాజేంద్రప్రసాద్ ఎసిఎఫ్ కార్యక్రమ రాష్ట్ర నిపుణుడు, ఇటీవల 100 రోజుల క్షయ వ్యాధి ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుంచి వనపర్తి జిల్లాకు సీబీ నాట్ పరీక్షలో అవార్డు వచ్చినందుకు వనపర్తి జిల్లా క్షయ వ్యాధి కార్యక్రమ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డిని శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను అందించి అభినందించారు. 100 రోజుల క్షయ వ్యాధి ప్రచారంలో అమలు చేసిన కార్యాచరణ, సముదాయ చైతన్యం, (ఛాతీ ఎక్స్-రే )చికిత్స అమలు చేసిన కార్యక్రమాలు భవిష్యత్తులో బాలల క్షయ వ్యాధి పరీక్షల గురించి క్షయ వ్యాధి కార్యక్రమ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డిని, డీఐఓ డాక్టర్ పరిమళ ని, క్షయ వ్యాధి నోడల్ అధికారి డాక్టర్ వంశీ కృష్ణ ని అడిగి తెలుసుకున్నారు. సాథి ,టిబి అలర్ట్ ఇండియా బృందం సభ్యులు క్షయ వ్యాధి క్లినిక్ వైద్య అధికారి డాక్టర్ మారుతీ ని క్షయ వ్యాధి రోగులతో కొంతసేపు మాట్లాడారు. రాజానగరంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి శిబిరానికి వెళ్లి, అక్కడ ఉన్న డాక్టర్ రాకేష్ రెడ్డి తో శిబిర ఏర్పాటు వివరాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాషిత్ ఖాన్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్టిఇపీ నాగేష్, ధర్మ, ప్రవీణ్, రాంచందర్ క్షయ వ్యాధి సిబ్బంది, ఆరోగ్య సహాయకులు వినోద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ టిబి అలర్ట్ ఇండియా, ఎక్స్-రే రేడియోగ్రాఫర్లు లక్ష్మీ నారాయణ, ఈశ్వర్, ప్రయోగశాల సాంకేతిక నిపుణులు తదితరులు పాల్గొన్నారు.



# నీరు అందించి పంటలను కాపాడాలి

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రాంపురం గ్రామం ఇతర గ్రామాల రైతులు రబీ సీజన్ కు నీరు అందించి పంటలను కాపాడాలని శుక్రవారం హైదరాబాదు లోని ప్రజా భవన్ వద్ద ప్రజావాణి కార్యక్రమంలో డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా డీ18, డీ19, వరకు ఏప్రిల్ చివరి వారం వరకు నీటిని వదలాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ సంబంధిత జూరాల ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి నీరు అందిస్తామని ఎవరు అధైర్యపడవద్దని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా పోలోజు శ్రీనివాస్

**టీ మీడియా మార్చి 28,ఎండపల్లి:**



బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగాకొత్తపేట గ్రామానికి చెందిన పోలోజు శ్రీనివాస్ నియమితులయ్యారు. విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్ వివిధ సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములై,బీసీలను చైతన్య పరుస్తు,బీసీ ఉద్యమాల్లో చూరుకుగా పాల్గొని బిసిలను చైతన్య పరుస్తున్నందుకు. ఎండపల్లి మండల అధ్యక్షునిగా నియమిస్తున్నట్లుజాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య సూచనలతో , రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేశం ఆదేశాల మేరకు శ్రీనివాస్ ను నియమిస్తూన్నట్లు రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు .ఈ సందర్భంగా పోలోజు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తన నియమకానికి సహకరించిన ముసి పట్ల లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపుతూ, కొండపల్లి మండలంలో ని అన్ని బీసీ కులాలను కలుపుకొని సామాజిక వర్గాన్నిచైతన్యవంతులుగా చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# లే అవుట్ రిజిస్ట్రేషన్ కు25 శాతం రాయితీ

- మున్సిపల్ కమీషనర్ నరసింహ
- 150 మంది కోటి ఇరవై లక్షలు జమ

**టీ మీడియా, మార్చ్ 28 సత్తుపల్లి:-**



2020 సంవత్సరంలో లే అవుట్ రెగ్యులైజేషన్ కు వెయ్యి రూపాయలు చెల్లించి ఎదురు చూస్తున్న ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. 25 శాతం రాయితీ తో లే అవుట్ రెగ్యులైజేషన్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణ మున్సిపల్ కమీషనర్ నరసింహ శుక్రవారం మీడియాకు తెలిపారు. మార్చి 31 చివరి గడువని హర్యాప్ ప్రజలారా అని కమీషనర్ అన్నారు. మొత్తంగా నాడు పురపాలక సంఘం పరిధిలో 2240 మంది దరఖాస్తు చేసుకున్నారని నరసింహ తెలిపారు. కేవలం 150 మంది మాత్రమే ఎల్.ఆర్.ఎస్. శుక్రవారానికి చేసుకున్నారని నరసింహ తెలిపారు. 150 మంది ద్వారా శుక్రవారం నాటికి కోటి ఇరవై లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానా కు జమ అయిందని తెలిపారు.

# 6,729 మంది ఉద్యోగుల తొలగింపు

(మొదటిపేజీ తరువాయి..)

కీలక విభాగాల్లో మరిన్ని మార్పులు ఉండవచ్చు. ప్రభుత్వ చర్యతో ఉద్యోగ నియామకాల కోసం ఆరు వేలకుపైగా కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం గ్రూప్ వన్ నుంచి గ్రూప్ ఫోర్ వరకు కొత్త నోటిఫికేషన్లపై చర్చ జరుగుతోంది. కాంట్రాక్టుపై కొనసాగుతున్న కారణంగా పదోన్నతులు ఆలస్యమయ్యాయని ఉద్యోగ సంఘాల నుంచి అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజా ఉత్తర్వులతో ఉద్యోగులకు పదోన్నతుల అవకాశాలు విస్తరించనున్నాయి. ప్రభుత్వం పదవీ విరమణ అనంతరం కాంట్రాక్టుపై కొనసాగుతున్న 6729 మంది ఉద్యోగులను తొలగించినప్పటికీ అత్యవసరంగా 100 మందికి మాత్రమే తిరిగి అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మెట్రో రైల్ ప్రాజెక్ట్‌కు ఎన్వీఎస్ రెడ్డికి తిరిగి అవకాశం ఇవ్వచ్చని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గనుంది. కాంట్రాక్టు ఉద్యోగుల స్థానంలో కొత్త నియామకాలు చేపట్టేందుకు మార్గం సుగమం అవుతోంది. పదోన్నతులు నిలిచిపోవడంపై ఉద్యోగుల నుంచి వచ్చిన అసంతృప్తిని తొలగించేందుకు వీలయ్యే అవకాశం కూడా ఉంది. మరోవైపు కాంట్రాక్టు ఉద్యోగులను ఒక్కసారిగా తొలగించడంపై ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. మొత్తానికి రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయం అటు ఉద్యోగ నియామకాలపై ఇటు రాజకీయ పరిణామాలపై దీర్ఘకాలంలో ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

# భవిష్యత్ అంతా భారతీయులదే

(మొదటిపేజీ తరువాయి..)

తలసరి ఆదాయం అమెరికన్ ఇండియన్లదే అని తెలిపారు. అమెరికాలోని ఖరీదైన ప్రాంతాల్లోకి వెళ్లి తెలుగు, తమిళంలో పిలిస్తే చాలామంది పోగవుతారన్నారు. భారతీయులు ప్రపంచంలో ఏ ప్రాంతంలో అయినా సర్దుకుపోగలుగుతారని, 2047 నాటికి భారతీయులు ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతారని అభిప్రాయపడ్డారు. భారతీయులు సాంకేతికతను త్వరగా అందిపుచ్చుకుంటారని, రానున్న రోజుల్లో అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా నిలబెడతామని స్పష్టం చేశారు. నైపుణ్యం కలిగిన యువశక్తి మన సొంతమన్నారు.

## త్వరలోనే ఏపీకి గూగుల్

మరావతిలో ఏర్పాటు చేసే క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ గేమ్ ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతిలో ఏర్పాటు కానుందన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసే క్వాంటమ్ కంప్యూటింగ్ టవర్ దేశానికే తలమానికం కానుందన్నారు. అన్ని అత్యాధునిక సాంకేతికతలకు ఇది హబ్?గా నిలుస్తుందన్నారు. ఐఐటీ మద్రాస్ సాయంతోనే అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఏర్పాటవుతుందని సీఎం వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు వివిధ దిగ్గజ కార్పోరేట్ సంస్థలు ఇందులో భాగస్వామ్యం అవుతాయన్నారు. ఇప్పటికే చేసుకున్న ఒప్పందంతో త్వరలోనే ఏపీకి గూగుల్ రానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

నా నివేదిక సత్ఫలితాలు ఇచ్చింది: అంతా కలిసికట్టుగా పని చేస్తే 2047నాటికి దేశాన్ని నెంబర్1 స్థానంలో నిలబెట్టగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. భారతదేశం నెంబర్1 స్థానంలో ఉంటే అందులో తెలుగువారే ఎక్కువ ఉంటారన్నారు. నేర్చుకోవడం అనేది ప్రతి ఒక్కరికీ నిరంతర ప్రక్రియ కావాలని చెప్పారు. నేటి యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. నేర్చుకోవటానికి రిటైర్మెంట్ అంటూ ఉండకూడదని స్పష్టం చేశారు. దేశంలో డిజిటల్ కరెన్సీకి మోదీ ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహించిందని, డిజిటల్ కరెన్సీ వినియోగంపై తాను కేంద్రానికి ఇచ్చిన నివేదిక సత్ఫలితాలు ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుతం 6 లక్షల మంది ఇంటి నుంచే పని చేస్తున్నారని, వర్క్ ఫ్రమ్ హోం విధానాన్ని రానున్న రోజుల్లో 30-40 లక్షలకు తీసుకెళ్లవచ్చని వ్యాఖ్యానించారు. 2047లో దేశాన్ని నెంబర్1 స్థానంలో నిలబెట్టడం మీ చేతుల్లోనే ఉందని విద్యార్థులతో చెప్పారు. విద్యార్థుల నుంచి విశేష స్పందన: చంద్రబాబు పరిచయ కార్యక్రమంలో విద్యార్థుల కేరింతలు, చప్పట్లతో ప్రాంగణమంతా మార్మోగింది. చెన్నైలో ముఖ్యమంత్రి చంద్రబాబు కు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. చంద్రబాబు పేరు ప్రస్తావనకు వచ్చినప్పుడల్లా ఐఐటీ విద్యార్థులు కేరింతలు కొట్టారు.



# ఆరుగురు విద్యార్థులు పరార్

**టీ మీడియా మార్చి 28,ఆలమూరు :**
కోనసీమ జిల్లా ఆలమూరు మండల కేంద్రంలోని కంద్రిక పేటకు చెందిన ఆరుగురు మైనర్ విద్యార్థులు పరారైన ఘటన శుక్రవారం నమోదయింది. ఈ మేరకు తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై ఎం.అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రంలోని కంద్రిక పేటకు చెందిన కొమరగిరి కరుణ, స్థానిక బొబ్బ జయశ్రీ జడ్పీ గర్ల్స్ హైస్కూల్ నందు 8వ తరగతి చదువుతుంది. అలాగే కొమరగిరి పుష్ప 6వ తరగతి, గంధం సత్యనారాయణ 8వ తరగతి, మద్రి సంతోష్ 7వ తరగతి, కొమరగిరి పండు 6వ తరగతి స్థానిక కొత్తూరు హై స్కూల్ నందు చదువుతున్నారు. కొమరగిరి మారుతి 7వ తరగతి రామచంద్రపురం రాయలసీ పైలవసి స్కూల్ లో చదువుతున్నాడు. ఈ ఆరుగురు విద్యార్థులు తమ తల్లిదండ్రులు మందలించారని ఇంటి నుండి వెళ్లిపోయారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని ఎస్సై అశోక్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ అన్నారు. విద్యార్థుల ఆచూకీ తెలిస్తే పోలీస్ వారికి సమాచారం అందజేయాలని ఎస్సై కోరారు.

# కారు డిక్కీలో మహిళ మృత దేహం

**టీ మీడియా, మార్ఛ్ 28 ,నిజామాబాద్ :**




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శివారులో శుక్రవారం మధ్యాహ్నం దారుణ సంఘటన చోటుచేసుకుంది ఓ మహిళను హత్య చేసి మృతదేహాన్ని కారులో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ రూరల్ పరిధికి చెందిన కమల (50 )ను గుర్తు తెలియని వ్యక్తులు ఎక్కడో హత్య చేశారు. అనంతరం ఆమె డెడ్ బాడీని ఓ కారు వెనుక డిక్కిలో వేసుకొని కంటేశ్వర్ బైపాస్ రోడ్డు నుండి వెళ్తుం డగా రూరల్ పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. అయితే కారులో ఉన్న వ్యక్తులు పరారైనట్లు తెలిసింది. మహిళను ఎందుకు హత్య చేయాల్సి వచ్చింది, కారణాలు ఏమిటి అని ఘటనపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు నిర్వహిస్తున్నారు. నిజామాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తు న్నారు. మహిళ డెడ్ బాడీని తరలిస్తున్న కారును పోలీసులు సీజ్ చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మహిళా మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# పట్టుబడ్డ రేషన్ బియ్యం దొంగలు

- వివరాలు తెలిపిన ఎసిపి రఘు

**టీ మీడియా, మార్ఛ్ 28 ,కల్లూరు :**
మండల పరిధిలోని చిన్న కోరుకొండి గ్రామంలో రేషన్ బియ్యం ను దొంగలించిన దొంగలు దొరికారు. వైరా మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన ఓర్సు హనుమంతురావు. అతని అన్న ఓర్సు కృష్ణ దొర. గత కొన్ని సంవత్సరాలుగా వారి గ్రామ చుట్టుపక్కల గ్రామాల్లో రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసి, అమ్ముకుంటూ వ్యవస్తీకృత నేరాలకు పాల్పడుతూ, పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం దొంగతనం చేసి అమ్ముకొని ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదిద్దామని నిర్ణయించుకొని, గతంలో వారి రేషన్ బియ్యం వ్యాపారానికి సహకరించే వారైనా కొండకోడిమ గ్రామానికి చెందిన నల్లబోతుల ఉదయ్, వెలిశాల చందు ఎన్టీఆర్ జిల్లా నెమలి గ్రామానికి చెందిన అశోక్ లేలాండ్ వ్యాన్ డ్రైవర్ అయినా గరిడేపల్లి జగదీష్ ,సాయి లకు బియ్యం దొంగతనం చేసి డబ్బులు సంపాదించే ఐడియా చెప్పగా ఓర్సు హనుమంతు, ఓర్సు కృష్ణ , దొర లు చిన్న కోరుకొండి గ్రామంలోని కిష్టారం రోడ్ లో గల రేషన్ షాపు దొంగతనం చేయడానికి అనువుగా ఉంటుందని ప్లాన్ వేసుకుని తేదీ 16. 03.2025 న రేషన్ షాపు నకు బియ్యం వచ్చిన విషయం తెలుసుకొని, విషయాన్ని ఉదయ్, చందు గరిడేపల్లి జగదీష్ లకు చెప్పి, వైరా మండలం దాచారం గ్రామానికి చెందిన నలుగురు కూలీలను దొంగ బియ్యం లోడింగ్ అని వారికి చెప్పకుండా కూలీకి మాట్లాడుకొని, పెద్దమొత్తం లో ఉన్న బియ్యం కాబట్టి జగదీష్ వ్యాను తో పాటు ఇంకో అశోక్ లేలాండ్ వ్యాన్ ని కిరాయి మాట్లాడుకొని అందరూ కలిసి 16.03.2025 న అర్ధరాత్రి సమయంలో చిన్నకోరుకొండి రేషన్ షాపు వద్దకి వచ్చి, షాప్ తాళం పగలగొట్టి అందులో గల 180 బస్తాల రేషన్ బియ్యం (90 క్వింటాళ్లు) ను రెండు వ్యాన్లలో దొంగతనముగా నింపుకొని వెళ్లారు, గతంలో వారు బియ్యం నిల్వ చేసే ఎన్టీఆర్ జిల్లా నెమలి గ్రామానికి చెందిన కూరాకుల మురళి ఇంటి వద్దకు తీసుకెళ్లి, అందులోని 110 బస్తాలను తెల్ల సంచుల్లోకి మార్చి, కేజీ 20 రూపాయలు చొప్పున 25 క్వింటాలను గంపలగూడెం మండలం వినగడప గ్రామ శివారు కోళ్ల ఫారం ఓనర్ అయిన కాంతారెడ్డికి 50 వేల రూపాయలకు, 30 క్వింటాలను వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన నరసింహారావు అనే వ్యాపారికి 60 వేల రూపాయలకు అమ్ముకొని, మిగిలిన 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కూరాకుల మురళి ఇంటి వద్ద నిలువ చేసి ఉంచి, ఎవరికైనా అమ్ముకుంధామనే ప్రయత్నం చేయుచుండగా కల్లూరు పోలీసు వారికి సమాచారం మేరకు శుక్రవారం (28.03.2025) మధ్యాహ్నం నెమలి గ్రామంలోని కూరాకుల మురళి ఇంటి వద్దకు వెళ్ళి అక్కడ ఉన్న ఓర్సు



హనుమంతు, గరిడేపల్లి జగదీష్, సాయి, నల్లబోతుల ఉదయ్ మరియు కూరాకుల మురళిలను అరెస్టు చేసి, వారి వాటా కి వచ్చిన డబ్బులోనుండి ఖర్చుపెట్టుకోగా, వారివద్ద మిగిలిన 30 వేల రూపాయలు నగదు, 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం, ఒక అశోక్ లేలాండ్ వాహనం, 110 ఖాళీ గోనె సంచులు జప్తు చేయడమైనది. పరారీలో ఉన్న ఓర్సు దొర, చందు, దొంగ సొత్తు కొనుగోలు చేసిన కాంతారెడ్డి, నరసింహారావుల గురించి ప్రత్యేక బృందంతో గాలింపు చర్యలు చేపట్టడమైనది.రేషన్ బియ్యం దొంగలని పట్టుకొనుటలో చాకచక్యంగా వ్యవహరించిన సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తిలింగయ్య ని, ఎస్సై హరిత కల్లూరు పోలీస్ సిబ్బంది ని , ఏసీపి రఘు అబినందించి వారికి రివార్డు లు అందజేసారు.